05ATP22_05ATP22.qxd 23-08-2025 AM 12:38 Page 1



# చిరంజీవి 70.వ జన్మదిన వేడుకలు



గ్రామ ప్రజల తోటి కేకును కట్ చేస్తున్న రాంప్రసాద్.

నల్లచెరువు ఆగస్టు: 22 ప్రభాతవార్త.

నల్లచెరువు మండలంలోని గోపన రాంప్రసాద్ శుక్రవారం చిరంజీవి 70.జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ. చిరంజీవి తెలుగు సినిమా పరిశ్రమలలో ఒక మెగాస్టార్ గా ప్రజా నాయకుడిగా సామాజిక కార్యకర్తగా అనేక రంగాలలో తనదైన ముద్ర వేశారు. 1978 మొదలైన పునాదిరాళ్లు సినిమాతో పాటు తన నటన జీవితాన్ని ప్రారంభించి సుమారు తెలుగు తమిళం కన్నడ హిందీ భాషల్లో 150. పైగా చిత్రాలు నటించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని. అనంతరం రాజకీయ జీవితం 2008లో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు 2009. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో తిరుపతి నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా గెలుపొందారని ఆయన సిని మాలకే పరిమితం కాకుండా సామాజిక సేవ కార్యక్రమాలు కూడా చాలా సేవలు చేశారని 1998.లో చారిటబుల్ ట్రస్టు ద్వారా బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్. నిర్మించి ఈ బ్లడ్ బ్యాంక్ ద్వారా లక్షల మందికి రక్తాన్ని అందించారని. సి సి టి ద్వారా నాలుగు సార్లు సేవా సంస్థగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డులను అందుకున్నారని మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారని ఆయన ఇలా ంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని అందరి ఆశీస్సులు చల్లగా దీవించాలని గ్రామ ప్రజలు అందరూ జన్మ దిన శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కల్లిపల్లి చంద్ర. గుత్తా ప్రసాద్. ఎంఆర్ మోహన. మల్లీ నాయుడు. గంగలప్ప. వేమయ్య. తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ

నల్లమాడ ఆగస్టు 22 ప్రభాతవార్త, ప్రముఖ సినీ నటుడు మాజీ కేంద్రమంత్రి చిరంజీవి 70వ జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు శుక్రవారం నల్లమాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మొదట బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల కార్యక్రమంలో భాగంగా చిరంజీవి అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ సినీ రంగంలో ఆయన చేసిన సేవలు చాలా గొప్పవని, అదేవిధంగా ఆయన చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చాలామంది జీవితాలలో వెలుగునిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి :: ఎస్.ఐ నరసింహుడు




ఎస్.ఐ నరసింహుడు

తలుపుల, ఆగస్టు 22, ప్రభాతవార్త,:

వినాయక చవితి పండుగ ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్.ఐ నరసింహుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండల వ్యాప్త ంగా అన్ని గ్రామంలో వినాయక చవితి ఉత్స వాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిర్ణయించిన షరతుల ప్రకారం అనుమతులు తీసుకుని సామ రస్యంగా ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచిం చారు. వినాయక మండపాలకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవా లన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మం డపాలు నిర్మించకూడదని, ఫైర్, విద్యుత్తు, పోలీసుల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని తెలిపా రు. వినాయక ఉత్సవాలలో డీ జేలను అనుమతించబడుతున్నారు. ఎక్కడైనా అవాంఛనీ య సంఘటనలో జరిగితే వినాయక మండపాల కమిటీ వారి బాధ్యత వహించాలన్నారు. చట్టాన్ని ఎవరైనా ధిక్కరించి అవాంఛనీయ సంఘటన లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టమోటా లారీ బోల్తా..





బోల్తా పడిన టమోటా లారీ

నల్లచెరువు ఆగస్టు 22 ప్రభాత వార్త :

మండల పరిధిలో ని దేవిరెడ్డిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై టమాటాలను తలిస్తున్న లారీ శుక్రవారం ఉదయం బోల్తా పడింది స్థానికులు తెలిపిన వివరాలు : అన్నమయ్య జిల్లా మొలకలచెరువులోని ఒక టమాటా మండీలో లారీ టమాటాను లోడ్ చేసుకొని కదిరి వైపు వెళ్తుంది. అయితే దేవిరెడ్డిపల్లి సమీపంలో ని జాతీయ రహదారి పై లారీ వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా లారికి కుక్కల మంద అడ్డువచ్చాయి దింతో లారీ డ్రైవర్ బ్రేక్ వేసాడు. లారీ వేగం నియంత్రణ కోల్పోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా గాయపడిన డ్రైవర్ ను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేయలేదు..

## సిఎం, డిసిఎం పోటోల బహుకరణ



సిఎం, డిసిఎం పోటోల బహుకరిస్తున్న దృశ్యం

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 22, ప్రభాతవార్త : మండలంలోని కొండక మర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు క్రిష్ణానాయక్‌కు శుక్రవారం స్థానిక టిడిపి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిల పోటోలను బహుకరించారు. అంతే కాకుండా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పోటోలు ఇచ్చారు. రాష్ట్ర పాలకుల గౌరవార్ధం వారి పోటోలు అందించామన్నారు. ప్రదానో పాధ్యాయుని కార్యాలయంలో వీటిని ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ అల్లాబకష్, స్కూల్ కమిటీ ఛైర్మెన్ రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకరయ్య, నాయకులు లక్ష్మీపతినాయుడు, సుధాకర్ నాయుడు, చంద్రాయుడు, గ్యాస్ అబ్లు, జనసేన సతీష్, బడిశం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన ప్రజా నాయకుడు ప్రసాద



ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

నంబులపూలకుంట, ఆగస్టు 22 ప్రభాతవార్త

ప్రజాసేవ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా మా మండల ప్రజలు హృదయాలు గెలుచుకున్న మంచి మనసున్న నాయకుడు ఎమ్మెల్యే ప్రసాద్ అని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ..ఏ నాయకుడు ఆలోచించని దోరణిలో మా నాయకుడు ప్రసాద్ కార్యకర్తలు ఎప్పుడు ఉమ్మడిగా కలిసి పని చేయండి అలాగే కూటమి ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు మీ పరిధిలో ఉండే యువత యువకులకు ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా ఉండాలని అలాగే మండల అభివృద్ధికి ప్రజలు, కార్యకర్తలు ఎప్పుడు అండగా ఉంటానని తెలియజేశారు.

## షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ యువకులకు హెచ్‌ఎంవి డ్రైవింగ్‌లో శిక్షణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల యువతీ యవుకులకు హెవీ మోటార్ డ్రైవింగ్(హెచ్ఎంవి) ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ కార్పోరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 20 సంవత్సరాలపై ఉండి, 40 సంవత్సరాలు దాటిన వారు మెడికల్ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారై ఉండాలని, అభ్యర్థికి కనీసం ఒక సంవత్సరం కాల పరిమితి గల ఎల్ఎంవి లైసెన్స్ ఉండాలి, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులము సర్టిఫికెట్ కలిగి ఉండాలి, హెచ్ ఎంవి ఎల్ఎల్ఆర్ కోసం రూ.211లు డ్రైవింగ్ లైసెన్స్ కోసం రూ.1060లు అభ్యర్థి చెల్లించాలి, జిల్లాలో మొత్తం 10 మంది అభ్యర్థులను జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా కమిటీ చేత ఎంపిక చేయబడును. అందులో 5 మంది పురుషులు, 5 మంది మహిళలు ఉంటారు. దరఖాస్తు నమూనా జిల్లా కార్యాలంలో లభ్యమగును. ఎంపిక కాబడిన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ వారి ఆమోదంతో శిక్షణకు ఇచ్చి, శిక్షణ పూర్తి అయ్యాక అభ్యర్థులకు సర్టిఫికెట్ అందజేయబడును. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను కార్య నిర్వహక సంచాలకులు, ఎస్సీ కార్పోరేషన్ అనంతపురం వారి కార్యాల ంలో ఈ నెల 27 సాయంత్రం 5 :00 గంటలలోపు సమర్పించాలని సూచించారు. ఆ తర్వాత వచ్చే అప్లికేషన్లు స్వీకరించబడవని అందులో పేర్కొన్నారు.

## వైద్య నిమిత్తం ప్రైవేట్ స్కూల్ టీచర్‌కు రూ.52,300 ఆర్థిక సాయం





చెక్కును అందజేస్తున్న లాల్ బాషా

అనంతపురం కల్చరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త

నగరంలోని స్వచ్ఛంద సంస్థలు, ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ మరొకసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. నాలుగు రోజుల క్రితం కటారు జగదీష్ అనంతపురంలోని ఒక ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్‌కు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు అయ్యాయి. కాలు విరగడ ం, మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల ప్రస్తుతం సాయినగర్ మొదటి క్రాస్‌లో ఉన్న నాగ సహరి ఆస్పత్రిలో ఐసియులో అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఆ కుటుంబానికి సహాయం అందించాలని శ్రీ ఆదరణ సేవా ట్రస్టు సామాజిక మాధ్యమం వాట్సాప్ ద్వారా విషయాన్ని తెలిపారు. వివిధ సంస్థలు, ఫ్రెండ్స్, సొసైటీ, మన ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ సహాయ సహకారాల ద్వారా సేకరించిన రూ.52,300 లను స్వయంగా ఆసుపత్రికి వెళ్లి తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్, షకీలుద్దీన్ బాధితుని భార్య అంజలికి అందజేశారు. సహాయం అందించిన ప్రతిదాతకు, ట్రస్ట్ సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హత ఉన్న వారందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి !

### - కూటమి ప్రభుత్వానికి పెన్షన్ పథకాలు బారమా..? లేక ప్రజలే భారమా ! - 10-15 ఏళ్లుగా తీసుకుంటున్న దివ్యాంగులు ఒక్క రోజులోనే అనర్హులా..!





నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

రాప్తాడు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నందు వికలాంగులతో ధర్నా నిర్వహించడం జరిగింది. రీ వెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పెన్షన్ తీసివేయడం జరిగిందని తీసివేసిన పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఒకటో తారీఖున ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తొలివిడతగా దివ్యాంగులు, ఆరోగ్య పెన్షన్లపై రీవేరిఫికేషన్, రీఅసెస్ మెంట్ పేరిట వికలాంగులంతా మరోసారి వైద్యుల వద్దకు వెళ్లి సదరం సర్టిఫికెట్ చేయించు కోవాలని షరతు పెట్టిందని, వికలాంగత్వం ఎంత ఉందో వైద్యులతో ధృవీకరించి పర్సంటేజీతో సర్టిఫికెట్‌ను తీసుకు రావాలని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టిందన్నారు. దీంతో గత పది, పేదిహేనేళ్లుగా పింఛను తీసుకుంటున్న వికలాంగులు సైతం మళ్లీ సదరం సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకుని,వైద్య పరీక్షలు చేయించు కున్నారన్నారు.ఇప్పుడు వైకల్యం శాతం 40 కంటే తగ్గిందన్న సాకుతో చాలా మంది పింఛన్లను తొలగిస్తున్నారని వారు మండిపడ్డారు. దివ్యాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సింది పోయి, వారి బతుకులతో ఆటలాడుకుంటోందని,వారిపై ఎందుకంత కక్షయపూరితంగా వ్యవహరిస్తున్నారో చెప్పాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇస్తున్న పింఛను ఇప్పుడు ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నించారు.అప్పుడు అర్హులు.. ఇప్పుడు అనర్హులా..? రూ.200 పింఛను తీసుకున్న వికలాంగులు అప్పుడు అర్హత సాధించి,ఇప్పుడు అర్హత లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అప్పుడు, ఇప్పుడూ రెండు సార్లూ తనిఖీలు చేసింది వైద్యులే కదా, ఇప్పుడు అంగవైకల్యం తగ్గిందని ధృవీకరిస్తున్న ఈ డాక్టర్లది తప్పా.. లేకపోతే అప్పుడు ఇచ్చిన వైద్యులది తప్పా అని ప్రజలే ప్రశ్నిస్తున్నా రన్నారు.ఏళ్ల తరబడి పింఛన్లు తీసుకుంటున్న వికలాంగులను ఒక్కసారిగా అనర్హులుగా ప్రకటించడం న్యాయమా అంటూ ధ్వజమెత్తారు. తొలగించిన పెన్షన్లు పుట్టుక నుంచి వైకల్యంతో బాధపడుతున్న వారు, మంచానికే పరిమి తమైన శారీరక,మానసిక వైకల్యం ఉన్న వారికి, ఎన్నో ఏళ్లుగాపెన్షన్తీ సుకుంటున్నవారున్నారు వైకల్యశాతం తక్కువ,తాత్కాలిక వైకల్యం కారణంగా పింఛన్ నిలిపివేయనున్నట్లు మండల పరిషత్, కార్యాల యాల నుంచి నోటీసులు అందచేయడం ఆందోళన కలిగిస్తోంద న్నారు. నోటీసులు అందు కున్న వారు అర్హులుగా భావిస్తే తమ వివరాలను ఎంపిడిఓ, కార్యాల యాలలో అప్పీలు చేసుకోవాలని చేసుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు, దివ్యాంగులు శోకం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం నడవలేనివారిని తరచూ ఆసుపత్రుల చుట్టూ తిప్పడం సమంజసం కాదన్నారు.

## ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యూవల్‌పై రౌండ్ టేబుల్ సమావేశం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ ఎని రెన్యూవల్ చేయాలని శుక్రవారం ఎన్జీఓ హోమ్ నందు ఎస్సీ/ఎస్టీ అఖిల పక్ష కమిటీ పొలికేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించి 15 రోజులలోపు రెండు జిల్లా కమిటీలు, 200 గ్రామాల చొప్పున గ్రామాలలో కరపత్రాలు పంచి ఆర్‌డిటికి నిధుల గురించి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి 10 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించాలని, దానికంటే ముందు ముగ్గురు మంత్రులను, ఇద్దరు ఎంపీలను కలిసి వాళ్ల టైమ్‌ను బట్టి సోమ, మంగళవారాల్లో వారికి వినతి పత్రాలు ఇవ్వాలని, అదేవిధంగా 24/8/25 న సత్యసాయి జిల్లాకు సంబంధించి పెనుగొండలో కూడా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కమిటీలు ప్రచారంలోకి వెళ్లి 8/9/25న ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షులు ఎల్లన్న పాల్గొన్న వివిధ ఎస్సీ/ఎస్టీ సంఘాలు, బిసిఆర్ దాస్, హరి, దాసగాని కుళ్ళయప్ప, కాంగ్రెస్ శంకర్, అక్కులప్ప, చిరంజీవి, రమేష్ నాయక్, చిన్నపెద్దన్న, మడకశిర హనుమంతు, రాజగోపాల్, కుంటిమద్ది ఓబులేసు, సూరి, బడిగిరాజు, రామాంజి, శివరమణ, అది, సత్యం, విజయ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్నా సర్టిఫికెట్స్ క్యాన్సిల్ చేసిన వైద్యులు

## - లబోదిబోమంటున్న దివ్యాంగులు - తాడిపత్రి మున్సిపాలిటీలో 306 పింఛన్లు రద్దు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులకు పెన్షన్ నెలకు 3 వేల రూపాయల నుండి 6 వేలు చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది. కాగా రాష్ట్రంలో బోగస్ సర్టిఫికెట్స్ అధికంగా వున్నాయని గుర్తించిన ప్రభుత్వం మండల అభివృద్ధి అధికారులు నోటీసులు జారీ చేసి ప్రత్యేక వైద్యబృందంతో దివ్యాంగులను పరిశీలించారు. అయితే కొంతమంది వైద్యాధికారులు అర్హత వున్నా అనర్హులుగా ప్రకటించి సదరం సర్టిఫికెట్లలో వైకల్య శాతం తగ్గించి నట్టేట ముంచారని దివ్యాంగులు లబోదిబోమంటున్నారు. కొంతమంది వైద్యులు అనర్హులతో అమ్యామ్యాలు పుచ్చుకొని అర్హులుగా ప్రకటించారన్న ఆరోపణలు చాలా వున్నాయి. ఇప్పటికే రీ వెరిఫికేషన్ ఆప్షన్ రావడంతో దివ్యాంగులు సచివాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. చాలా మంది మంచానికి, చక్రాల కుర్చీకి పరిమితమైన పెన్షన్ దారులను సైతం అనర్హులుగా ప్రకటించడంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో 306 మంది దివ్యాంగ పెన్షన్‌దారులకు 40 శాతం కంటే అంగవైకల్యం తక్కువ వుందని మీ పింఛన్లు రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ అధికారుల నుండి నోటీసులు అందాయి. ఇప్పటికైనా వైద్యాధికారులు అర్హత వున్న దివ్యాంగులకు న్యాయం చేయాలని పలువురు దివ్యాంగులు కోరుతున్నారు.

## గాజుల అలంకరణలో శ్రీకాళికామాత



శ్రీకాళికాదేవి అమ్మవారిని గాజులతో అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్ల పాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారు శుక్రవారం గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరిం చుకుని ఉదయం అర్చకులు వీరబ్రహ్మం ఆచారు లు అమ్మవారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, వివిధ రకముల సుగంధ ద్రవ్య జలములతో అభిషేకము నిర్వహించి అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, గాజులతో ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళ హారతి, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## శివాలయంలో శ్రావణమాసం పూజలు



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం



శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వ రస్వామి ఆలయంలో శుక్ర వారం శ్రీరాజరాజేశ్వ రిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవా రం పురస్కరించుకుని ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు అమ్మవా రిని వివిధ రకాల పుష్పహారాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గ రావ ఎలింగేశ్వరస్వామికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన తహాశీల్దార్



రికార్డులను పరిశీలిస్తున్న తహాశీల్దార్ రామనాథ్‌రెడ్డి

అమడగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో వున్న మంజు ఎరువుల దుకాణాన్ని శుక్రవారం మండల తహాశీల్దార్ రామనాథ్‌రెడ్డి తనిఖీ చేవారు. ఈ సందర్భంగా దుకాణంలోని రికార్డులను పరిశీలించారు. ఎరువులు రైతులకు విక్రయిస్తున్న ధరల వివరాలను దుకాణం యజమానిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ రైతులకు కల్తీ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారం రావడముతో తనిఖీ చేయడం జరిగిందన్నారు. నకిలీ ఎరువులు అమ్మరాదని నాణ్యమైన మంచి ఎరువులు అమ్మాలని దుకాణ యజమానికి సూచించారు. రైతుల నుండి అభ్యంతరాలు రాకుండా చూసుకోవాలని తహాశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎంపిఓ స్వరూప, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వినాయకచవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి - సిఐ నరేందర్‌రెడ్డి



సిఐ మాట్లాడుతున్న దృశ్యం

అమడగూరు. ఆగస్టు 22 ప్రభాతవార్త

అమడగూరు మండల వ్యాప్తంగా వినాయకచవితి ఉత్స వాలను శాంతియుతంగా జరుపుకో వాలని నల్లమాడ సిఐ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్ లో శుక్రవారం తెలుగుదేశం, జనసేన, బిజెపి, వైసిపి పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయకచవితి పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామా ల్లోని పెద్దమనుషులు తమ పిల్లల పట్ల గ్రామ భవిష్యత్తును ఆలోచిం పజేసుకొని శాంతియుతంగా వినాయకచవితి పండుగను, నిమజ్జనాన్ని జరుపుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా అమడుగూరు మండలంలో ప్రత్యేకంగా ప్రేమలో పడుతున్న చిన్నారులకు వివాహాలు జరిపించడం చాలా విడ్డూరంగా వుందని అలాంటి వాటిని ప్రోత్సహిస్తే తల్లిదండ్రులు జైలు పాలు అవుతారన్నారు. ఇందుకు సహకరించిన వారికి కూడా శిక్ష అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### - ఎస్ఐ ఆంజనేయులు



ఎస్ఐ ఆంజనేయులు

పెద్దవడుగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవా లని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలకు తావు లేకుండా వినాయకచవితి పండుగ, నిమజ్జనం జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరన్నారు. పర్యావరణ కాలుష్యం జరగకుండా మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే ఏర్పాటు చేసుకో వాలన్నారు. మంటపాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా వుంచుకో వాలన్నారు. ఉత్సవాలు ముగిసిన తరువాత విగ్రహాల నిమజ్జనం కోసం ప్రభుత్వం గుర్తించిన నిమజ్జన ఘాట్లను మాత్రమే ఉపయోగిం చాలన్నారు. వినాయకుని మంటపం వద్ద సిసి కెమెరాలు, ఫైర్ ఎక్యుప్‌మెం ట్స్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలరన్నారు. ఊరేగి ంపు సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్ర మాలు మాత్రమే నిర్వహించాలని, ఇతర మతస్థుల భావాలను దెబ్బతీయ కుండా సోదరభావంతో, పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరుపుకో వాలన్నారు. ప్రతి మంటప నిర్వాహకులు పోలీసు శాఖతో నిరంతర సమన్వ యం కొనసాగించాలని, విగ్రహం నిమజ్జనం చేసే సమయం, రూట్, నిమజ్జనం చేసే ప్రదేశం తప్పనిసరిగా పోలీసు వారికి తెలియచేయాలన్నారు. అధిక శబ్దం కలిగించే డిజె సౌండ్ సిస్టమ్స్, డ్రమ్స్, మైక్‌లు వాడరాదన్నారు. బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధమన్నారు. మంటపాల దగ్గర రాత్రివేళల్లో లౌడ స్పీకర్లు వినియోగిం చరాదన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలు భక్తి వాతావరణంలో, శాంతి సామరస్యంతో జరుపుకోవాలని ఎస్ఐ తెలియచేశారు.

## రైతులకు యూరియా పంపిణీ



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాల యంలో శుక్రవా రం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ వెంకటరమణాచారి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పొలంలో చల్లుకునేందుకు యూరియా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. యూరియా రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## గ్రామాలకు బయలుదేరిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి తేరు



శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి నూతన తేరును అమడుగురు పంచాయతీ, గుండు వారిపల్లి పంచాయతీ, చీకరేవుల పల్లి పంచాయతీలోని గ్రామాల్లోని పురవీధుల్లో శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు అమ్మవారికి కాయ కర్పూరం పూలమాలలు సమర్పించి తేరుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచు షబ్బీర్, వెంకట్‌రెడ్డి, ఇండ్లూరు రాము, ఆదినారాయణ, రామప్ప, శ్రీరాములు, వెంకటేష్, నారాయణ, చిట్టిబాబు, ఆంజనేయులు, మూర్తి, శివ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కటిక కార్పోరేషన్ చైర్మన్ హరికృష్ణరావుకు ఘన సన్మానం



హరికృష్ణరావుకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం



హరికృష్ణరావును సన్మానిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఆరె కటిక కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పెద్దవడుగూరుకు చెందిన హనుమంతకారి హరికృష్ణరావును శుక్రవారం పలు జిల్లాలకు చెందిన ఆరె కటిక కులస్తులు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన కుల సంఘం పెద్దలు, నాయకులు పెద్దవడుగూరుకు తరలి వచ్చి హరికృష్ణరావు నివాసం వద్ద ఆయనను శాలువాలు, గజమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు రాజా మహేష్, డోన్ అధ్య క్షులు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులు శేఖర్‌రావు, రమణరావు, కులపె ద్దలు సురేష్, మురళి, కాశీరాజు, లక్ష్మీరాజ్, అశోక్, సురేందర్, ధవళ్‌జీ, హీరాలాల్, రాఘవేంద్ర, శ్యామ్, వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అరెస్ట్ - 96 మద్యం బాటిళ్లు స్వాధీనం




స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

పెద్దవడుగూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలోని మిడుతూరు గ్రామంలో అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహి స్తున్న హనుమంతు అనే వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనే యులు తెలిపారు. అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న హనుమం తును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 96 ఆంధ్ర మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మండల స్థాయి రైతు సేవా కేంద్ర సిబ్బంది సమావేశం



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

కూడేరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల రైతుసేవ వ్యవసాయ కేంద్రంలో గ్రామ సచివాలయ రైతు సేవ కేంద్రం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సిబ్బందికి రైతులకు సూచ నలు సలహాలు తెలియ జేయా లని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులకు తెలపాలని సూచించారు. ఈ పంట, వ్యవసాయ యంత్ర పరికరాల సర్వే గురించి, మండల కేంద్రంలో రైతులకు లభించు ఎరువుల గురించి అదేవిధంగా ప్రస్తుతం రైతులకు అవసరమయ్యే ఎరువులు ఇండెంట్ గురించి వారికి తెలియజేయాలని తెలియజేశారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాఘవేంద్ర, దిలీప్ మండల రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోండి



మాట్లాడుతున్న సిఐ రాజు

కూడేరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వినా యక చవతి పండుగ సందర్భ ంగా సిఐ రాజు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం లో ఆ యన మాట్లాడుతూ.. గ్రామా లలో మండపాల ఏర్పాట్లకు ఆన్లైన్ విధానంలో అనుమతులు పొందాలని అందుకోసం గణేష్ ఉత్సవ్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల కమిటీ వారు తప్పనిసరిగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పోలీస్‌స్టేషన్‌లో అనుమతులు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు వర్షాకాలం వేల విద్యుత్ సరఫ రాపై జాగ్రత్త వహించాలన్నారు. పెద్ద పెద్ద సౌండ్లతో స్పీకర్లు పెట్టకూడదు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకో వాలని సూచించారు. ఎవరైనా అలాంటి సంఘటనలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. వినాయక ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అనుమతి కొరకు ఎక్కడా ఎవరికీ పైసలు అందజేయకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు.

## బహుళ సంక్షోభాలకు పరిష్కారం ప్రకృతి వ్యవసాయం..!

-వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ



రైతు తయారు చేసిన పచ్చిరొట్టె ఎరువును పరిశీలిస్తున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవోలు, వీఏఏలు

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

బహుళ సంక్షోభాలకు ప్రకృతి వ్యవసాయమే పరిష్కారమని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ అన్నారు. ఉరవకొండలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ న్యాచురల్ ఫార్మింగ్‌పై (ఏపీసీఎన్ఎఫ్) డివిజన్‌లోని 4 మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలోని రైతు వన్నూరుస్వామికు చెందిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఆత్మ ఏడీఏ పద్మలత, ఆర్ఎస్‌కేల సిబ్బందితోపాటు సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రీ మాన్‌సూన్ డ్రైసోయింగ్, ఫెయిలటైజేషన్ పద్ధతులు, బీజామృతంతో విత్తన శుద్ధి, ఘన జీవామృతం, అంతర, ఎర, రక్షక పంటల సాగు గూర్చి వివరించారు. రైతుకు సాగు ఖర్చును తగ్గించడం, దిగుబడిని పెంచి నష్టాలను తగ్గించి లాభదాయకమైన ధరలను పొందడం ద్వారా వారి నికర ఆదాయాన్ని పెంచడం ప్రకృతి వ్యవసాయం ఉద్దేశమన్నారు. కృత్రిమ ఎరువులు, పురుగుల మందులు కలుపు రసాయనాలు కాకుండా ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయం చేయడం, ఆహారం యొక్క పోషక సమగ్రతను మెరుగుపర్చడం, ఆహారంలో రసాయన అవశేషాలు లేకుండా చూసి నేలలో సేంద్రీయ పదార్థాన్ని అభివృద్ధి చెందించి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రకృతి వ్యవసాయం లక్ష్యాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన పెంచాలని తద్వారా నాణ్యమైన ఉత్పత్తులు పొంది ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవోలు మధుకర్, పెన్నయ్య, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరులో మీ సమస్య-మా బాధ్యత



పేరూరులో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలో పేరూరు, శ్రీహరిపురం తదితర గ్రామాలలో మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎక్కువగా పింఛన్లకు, రేషన్‌కార్డుల విభజనకు, ఇంటి స్థలాలు, గృహాలకు అర్జీలు వచ్చాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు వచ్చి వాటిని లబ్దిదారులకు అందాయోలేదో విచారించగా వాటిపై చాలా తక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ప్రజలకు అందుబాటులో సమస్యలు పరిష్కరించాలని టిడిపి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తినాయుడు, రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, నాయకులు బడగొర్ల అంజినప్ప, పరందామయాదవ్, ఎంపిపి కర్రెన్న, ఆయకట్టు చైర్మన్ లక్ష్మినారాయణరెడ్డి, ట్రైలర్ నరసింహులు, చిత్తరంజన్, కె.శ్రీనివాసులు, వడ్డిసుబ్బు, ద్రోణాద్రి, వెంకటరామిరెడ్డి, చలిచీమల రమేష్, బెస్త మల్లికార్జున, ఇనాయతుల్లా పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

రామగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త



విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న చిరంజీవి అభిమానులు

మండలంలో చిరంజీవి అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నసనకోటలో అభిమానులు ఆంజినేయస్వామి ఆలయంలో పూజలు చేయించి విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌పుస్తకాలు,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుంటిమద్ది, రామగిరి, పేరూరు తదితర ప్రాంతాలలో అభిమానులు కేక్‌కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మా అభిమాన నటుడు ఆయురారోగ్యాలతోఉంటూ ప్రజాసేవచేయాలని వారుఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కెబి.రామాంజినేయులు, ఎంపిటిసి సంపత్‌కుమార్, ఉమాకాంత్, చెన్న, షణ్ముక, మురళీ, విజయ్, రామకృష్ణ పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యంపై 68 కేసులు నమోదు

-విద్యుత్ విజిలెన్స్ ఈఈ సి.రాజేష్, డీఈఈ కె.రాధిక

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త



మీటర్ మీటరును పరిశీలిస్తున్న విద్యుత్ విజిలెన్స్ డీఈఈ కె.రాధిక

విద్యుత్ చౌర్యంపై వజ్రకరూరు మండలం గడేహోతూరు గ్రామంలో దాడులు నిర్వహించి 68 కేసులు నమోదు చేసినట్లు విద్యుత్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.రాజేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాధిక తెలిపారు. శుక్రవారం గ్రామంలో దాడులు నిర్వహించిన సందర్భంగా ఉరవకొండలో వారు విలేఖరులకు దాడుల వివరాలను వెల్లడించారు. విద్యుత్ విజిలెన్స్ ఎస్ఈ డీపీఈ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఏపీటీఎస్ సీఐ విశ్వనాధచౌదరి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 28 గృహాలకు మీటర్లు లేకపోవడంపైన, 15 గృహాలకు మీటర్లు ఉన్నా డైరెక్ట్‌గా విద్యుత్‌ను వినియోగిస్తుండటం, దుకాణాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకొని గృహాలకు వినియోగిస్తుండటంపై 2, మీటర్‌వద్ద డైరెక్ట్ కనెక్షన్ ఇచ్చుకొని విద్యుత్ వినియోగిస్తుండటంపై 16 కేసులను నమోదు చేశామని వారి నుండి దాదాపు 2 లక్షల రూపాయలు అపరాధ రుసుం వసూళు చేయనున్నామన్నారు. ఈ దాడుల్లో విద్యుత్ విజిలెన్స్ కానిస్టేబుల్ రాజగోపాల్ సిబ్బంది ఉన్నారు.

## ఈనెల 31న టీచర్స్ కు క్రీడా పోటీలు

కొత్తచెరువు ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయని ,ఉపాధ్యాయులకు తెలియజేయడ మేమనగా సెప్టెంబర్ 05 తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం ) పురస్కరించుకొని ఉపాధ్యాయులకు ఆటల పోటీలు ఆగస్టు 31 ఆదివారం నాడు నిర్వహించబడునని మండల విద్యాశాఖ అధికారులు జయచంద్ర , సోమశేఖర్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు ఉపాధ్యాయులకు నిర్వహించే క్రీడా పోటీలు.. క్రికెట్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ స్పోర్ట్స్ 100 మీటర్స్ రన్నింగ్ రేస్ షార్ట్ ఫుట్, ఉమెన్ గేమ్స్ టెన్నికాయిట్ త్రో బాల్ చెస్ 50మీటర్స్ రన్నింగ్‌రేస్, మ్యూజికల్‌చైర్స్ క్రిడపోటీలు నిర్వహించబడతాయని ఎంఈఓ ను తెలిపారు ఆసక్తి గల ఉపాధ్యాయులు క్రింది ఫోన్ నెంబర్లను 6281140300,8985997169 ను సంప్రదించండి.

## ప్రతి పౌరునికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది. ఆర్డీవో మహేష్.

ధర్మవరం రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త

18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని, ప్రతి పౌరునికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటుకు సంబంధించిన పలు విషయాలపై వారు సలహాలు, సూచనలు తెలియజేశారు. తదుపరి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమస్యలకు పరిష్కారాన్ని కూడా వారు తెలియజేశారు. అనంతరం ఆర్డిఓ మహేష్ మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో 295 పోలింగ్ బూతులకు గాను 295 మంది బిఎల్ఓ లను నియామకం చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ సంబంధిత ఓటర్ల గురించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, ఇతర సమస్యల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు నూతన ఓటరు నమోదు కొరకు ఎన్ వి ఎస్ టి యాప్, లేదా ఓటర్ హెల్ప్ యాప్ ను ఉపయోగించుకొని ఓటర్లు నమోదు చేసుకుని అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి బిఎల్ ఏజెంట్ల జాబితాలు తొందరగా ఆర్డిఓ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది రాజకుమార్ తోపాటు వైయస్సార్, బిజెపి, సిపిఎం, జనసేన, కాంగ్రెస్, నవతరం పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలి..

ధర్మవరం రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త



అర్జీ దారుల నుండి వినతులు స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వార మీ సమస్యమా బాధ్యత కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం ఆయన 2వ రోజు కూడా సచివాలయాలకు వెళ్లారు. పట్టణంలోని 21, 27,32,34 సచివాలయాలకు టీడీపీనాయకులు అర్జీలతో వెళ్లారు. ఇందులో 27వ సచివాలయానికి శ్రీరామ్ స్వయంగా వెళ్లి.. ప్రజలు ఇచ్చిన అర్జీల గురించి చర్చించారు. ఇందులో సంక్షేమ పథకాలకు సంబంధించి.. చిన్న చిన్న కారణాలతో అర్హులకు పథకాలు అందకపోవడం గురించి మాట్లాడారు. వీటిని వెంటనే సంబంధిత పత్రాలు అప్‌లోడ్‌చేసి.. పథకాలువచ్చేలా చూడాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. విధులలో నిర్లక్ష్యం పనికిరాదని సూచించారు. ముఖ్యం గా ఇళ్లు, ఇంటి పట్టాలు, చేనేతల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి దరఖాస్తులు ఎలాంటి తప్పిదాలు లేకుండా అప్ లోడ్ చేయాలన్నారు. అర్హులకు ఎక్కడా అన్యాయం జరగకూడదన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యే అర్జీల బాధ్యత మీదేనన్నారు. హౌస్ మ్యాపింగ్ కు సంబంధించి త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు ప్రతి అర్జీ విషయంలో జవాబుదారీగా ఉండాలన్నారు. ఏ అర్జీని ఎవరి వద్దకు తీసుకెళ్తే.. పరిష్కారం అవుతుందనేది స్పష్టంగా చూడాలని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం....

షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్పర్సన్ శిల్ప అనుపాటి

పెనుకొండ ఆగస్టు 22 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న శిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ శిప్ప

పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్పర్సన్ శిల్ప అనుపాటి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని శివ సాయి మందిరంలో జరిగిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. మట్టి వినాయకులను వినియోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చు అన్నారు.స్థానిక జూనియర్ కళాశాల వద్ద నుండి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులతో ఆశ్రమం వరకు మట్టి వినాయక విగ్రహాల వాడకంపై భారీగా అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. అంతకుముందు జూనియర్ కళాశాలలో ర్యాలీని ఆర్డిఓ టి.ఆనంద్ కుమార్,శిల్ప లు జెండా ఊపి ప్రారంభించారు. సమావేశంలో ప్రగతి పాఠశాలల గ్రూప్ చైర్మన్ శ్రీనివాసులు ప్రశ్నిస్తున్న ట్రస్ట్ సభ్యులు చిట్టిబాబు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం

కొత్తచెరువు ఆగస్టు 22 ప్రభాతవార్త.



శ్రీకృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగిస్తున్న దృశ్యం

త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్త చెరువు కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు ..కొత్త చెరువు పట్టణంలో కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 7 వ రోజు ఆగస్టు 22 శుక్రవారం న ఈ రోజు శ్రీకృష్ణ ప్రతిమను గ్రామ వీధులలో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు శుక్రవారం చివరి రోజు ఊరేగింపు తో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. దేవుడే మనిషిగా అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు నీ దైవంగా గుర్తించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆ కమిటీ సభ్యులు నాగేంద్ర గంగా రత్న, నాగభూషణ, సాయినాథ్ రెడ్డప్ప శివ శంకర్ బాలాజీ పవన్ రాము ప్రబోధానంద సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.

బుక్కపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం 2025 26 విద్యా సంవత్సరం ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మక్బూల్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో కోర్స్ వివరాలు: బీ.కాం. కంప్యూటర్స్, బీఎస్సీ మ్యాథ్స్, బి.ఏ. ఎకనామిక్స్, బి.ఏ. స్పెషల్ తెలుగు, పై తెలిపిన కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. మా కళాశాలలో ప్రత్యేక అర్హతలు నెట్, సెట్, పి హెచ్ డి. కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన, గేమ్స్, కెరీర్ గైడెన్స్ సెల్, ఎన్.ఎస్.ఎస్, స్కాలర్షిప్., సదుపాయము అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులకు ఎంతో గొప్ప సువర్ణ ఆకాశమని అందరూ ఉపయోగించుకోగలరని ప్రవేశాలకు సంబంధించి పూర్తి వివరాలు కోసం కళాశాలలో నేరుగా సంప్రదించవచ్చు. అడ్మిషన్ వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9160044786, 9618853847.

## శ్రీ వడిసిలమ్మ అమ్మవారికి ఆఖరు శ్రావణ శుక్రవారం తమలపాకుల అలంకరణ

మడకశిర ఆగస్టు 22 ప్రభాతవార్త:



పట్టణంలోని అమరాపురం బస్టాండ్ నందు వెలసిన శ్రీ వడిసిలమ్మ అమ్మవారికి ఆఖరు శ్రావణ శుక్రవారం తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు. మడకశిర పట్టణం తలారి వీధికి చెందిన శ్రీమతి శ్రీ రాజేంద్ర బ్రమరాంబిక వీరి కుమారులు శ్రీమతి శ్రీ పావని సందీప్ కుమార్, సాయికుమార్, కుమార్తె సాయి తేజస్విని కుటుంబం వారిచే ఆఖరు శ్రావణమాసం శుక్రవారం అమ్మవారికి తమలాపాకుతో విశేష అలంకరణ, ప్రాకారోత్సవం దీపారాధన,ప్రత్యేక పూజలు, మహా మంగళారతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించి పాడైపోయిన భవనాలకు మరమ్మత్తులు చేపట్టండి.

ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు.

రొద్దం. ఆగస్టు 22 ప్రభాతవార్త.



వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు.

పెనుకొండ వై జంక్షన్ నందు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ను కలిసి బిజెపి జిల్లా కార్యదర్శి నీరుగంటి వేణుగోపాల్ మండల బిజెపి నాయకులు మండల కేంద్రమైన రొద్దంలో ఉన్నటు వంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉందని దానికి మరమ్మతులు చేపట్టి వైసిపి ప్రభుత్వం నిలిచిపోయిన పనులను పూర్తిచేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఆరోగ్య కేంద్రం గురించి తెలియజేస్తూ మండల వ్యాప్తంగా 63 గ్రామాలు ఉన్నాయని ఇక్కడ అందరూ వెనుకబడిన తరగతులకు చెందిన వారిని వైద్యం కోసం కార్పొరేట్ హాస్పిటల్ కు వెళ్లాలంటే వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని అందుచేత మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అన్ని వైద్య సేవలు అందే విధంగా ల్యాబ్ లు ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ రాబోవు రోజుల్లో భవనాలను నిర్మించి అన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా రూపకల్పన చేస్తామని తెలియజేయడం జరిగింది.

## ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్.

మడకశిర టౌన్ ఆగస్టు 22 ప్రభాతవార్త.



లైసెన్సుదారులతో సమావేశం నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య.

మడకశిర పట్టణంలో ఎక్సైజ్ స్టేషన్ ను అనంతపురం డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ నాగ మద్దయ్య తనిఖీ చేశారు. శుక్రవారం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు అందజేశారు. మడకశిర నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉందని కావున ఇక్కడ ప్రత్యేక నిఘా ఉంచి కర్ణాటక మద్యం రాకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో మద్యం వ్యాపారులతో ప్రత్యేక సమావేశాన్ని సైతం నిర్వహించుకుని పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య మాట్లాడుతూ: రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త బార్ పాలసీ విధానాన్ని అమల్లోకి తీసుకొని వస్తోందని ఈ బార్ పాలసీలో అనేక మార్పులు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో బార్ సమయ వేళలు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేదని అయితే వాటి వేళాలను ప్రభుత్వం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిర్వహించే విధంగా మార్పు చేయడం జరిగిందన్నారు. కొత్త మద్యం బార్లకు గతంలో ఉన్న ఫీజుల కంటే ప్రస్తుతం ఫీజులు కూడా తగ్గించడం జరిగిందని కొత్త బార్లకు వచ్చిన దరఖాస్తులకు ఈ నెల 30వ తేదీన లాటరీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా ఎక్సైజ్ సూపర్, నరసింహప్ప, స్థానిక సీఐ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బయోజైమ్ ఆధ్వర్యంలో పారితోషికాలు

రొద్దం. ఆగస్టు 22 ప్రభాత వార్త.

పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో బయోజైమ్ ప్రగతి స్కాలర్షిప్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని తురకల పట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతి పురుగుమందుల కంపెనీకి చెందిన ప్రతినిధులు స్కూల్ సిబ్బంది కలిసి ఒకొకరికి 2500రూ చొప్పున 10 మంది విద్యార్థులకు 25 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. కంపెనీ ప్రతినిధులు విద్యార్థుల గురించి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరింత ఉన్నత చదువులు చదువుకొని మీగ్రామానికి తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు మీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని తద్వారా మరింత ఉన్నత చదువులు చదువుకొని జీవితాశయాలను నెరవేర్చుకోవాలని మాకంపెనీద్వారా మరింత ప్రోత్సాహకాలు అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్న స్కూల్ సిబ్బంది సాయి సీడ్స్ ఏజెన్సీ సుగుణాకర్ రెడ్డి కంపెనీ ప్రతినిధులు ఏ ఎస్ ఎం సుబ్బారెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ సదాశివరెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

గుంతకల్లు, ఆగస్టు 22 ప్రభాతవార్త



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు కె.ఖలీల్, పివి విశాలాక్షిలను శుక్రవారం మోదీనాబాద్ డిపిఈపి పురపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యాకమిటీ చైర్‌పర్సన్ ఈరమ్మ, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించారని కొనియాడారు. అలాగే ఉపాధ్యాయులు పిఎస్‌హెచ్ఎంగా పదోన్నతి పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు మాధవికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్కారు బడి పిల్లలకు ఏటేటా పుస్తకాల సాయం

-ఎంపిడిఓ నరేంద్ర చేతుల మీదుగా...పుస్తకాలు పంపిణీ చేసిన దాత గంగాధర్‌రెడ్డి

గోరంట్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త



ఎంపిడిఓ చేతుల మీదుగా పుస్తకాల పంపిణీ నిర్వహించిన దాత

తన సంపాదనలో ఎంతో కొంత సొంత ఊరి ప్రభుత్వ బడి పిల్లలకు ఖర్చు చేయాలన్న ఉద్దేశ్యంతో గత 10 సంవత్సరాలుగా ప్రతి ఏడాది పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు ఆదర్శరైతు గంగాధర్‌రెడ్డి. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని రాగిమేకలపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గోరంట్ల ఎంపిడిఓ నరేంద్రకుమార్ చేతుల మీదుగా దాత గంగాధర్‌రెడ్డి పుస్తకాల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ నోటుపుస్తకాలు, పలకలు, ప్యాడ్‌లుచ, పెన్నులు, పెన్సిళ్లు, తదితర విద్యా సామాగ్రిని విద్యార్థులకు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ “చిరు” జన్మదిన వేడుకలు

గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త




ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శుక్రవారం మాజీ కేంద్రమంత్రి, మెగాస్టార్, డాక్టర్ పద్మభూషణ్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుకట్టపై వున్న శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు గావించారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు పాటిల్ సురేష్, రామ్‌చరణ్, తేజ, జిల్లా అధ్యక్షుడు బొయగడ్డ బ్రహ్మయ్య, నాయకులు చిన్నవెంకటేశ్వర్లు, అశ్వనాగప్ప, వెంకటపతి నాయుడు, మిద్దె ఓబులేష్, కుళ్లాయప్ప, రంగ, వెంకటేష్, మురళినాయక్, వంశీ, హరిసాయి, షెక్షావలి, పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బాధ్యతగా పండుగ చేసుకుందాం

గోరంట్ల పోలీస్ స్టేషన్లో “పీస్“ కమిటీ సమావేశంలో పెనుకొండ డి.ఎస్.పి నరసింగప్ప,సి ఐ బోయ శేఖర్. తాసిల్దార్ మారుతి

గోరంట్ల ఆగస్టు 22 ప్రభాతవార్త



సమావేశానికి హాజరైన ఉత్సవ నిర్వాహకులు.

వినాయక ఉత్సవాల నిర్వాహకులు మండపాల ఏర్పాటు, ఊరేగింపుల నిర్వహణ కొరకు తప్పనిసరిగా పోలీసు వారి ముందస్తు అనుమతులు తీసుకోవాలని పెనుకొండ డిఎస్పీ నరసింగప్ప మరియు సీఐ బోయ శేఖర్ లు తెలిపారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ బోయ శేఖర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో డిఎస్పీ నరసింగప్ప, తహసీల్దార్ మారుతి, ఎస్ ఐ వెంకట రమణ తో పాటు హిందూ, ముస్లిం మైనార్టీల నాయకులు,గణేష్ ఏర్పాటు కమిటీ సభ్యుల తో సమావేశం నిర్వహించారు, అలాగే గణేష్ మండపాలు, పందిళ్ళు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేస్తూ, మండపాల ఏర్పాటుకు ఎవరికి ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని తెలిపారు, అనుమతుల కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం అనుసరించాలని సూచించారు,గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా https://ganeshutsav.net క్లిక్ చేసి అనుమతులు పొందాలన్నారు, ఈ విధానంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకు అనుమతులు సులభంగా పొందవచ్చని డీఎస్పీ నర్సింగప్ప పేర్కొన్నారు. ..దరఖాస్తు విధానం చేయు విధానం... వెబ్సైటులోకి వెళ్లి New Application క్లిక్ చేయాలన్నారు, మొబైల్ నంబర్ ఎంటర్ చేసి వీగిశి ద్వారా వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు విండో ఓపెన్ అవుతుందన్నారు, దరఖాస్తు ఫారంలో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు, ప్రతి ఒక్కరూ మూడు రోజులు లేదా ఐదు రోజుల లో. నిమజ్జనాలు పూర్తి చేయాలన్నారు, మసీదుల వద్ద చర్చల వద్ద ఎలాంటి చర్యలకు దిగరాదని మతసామరస్యంగా భక్తిశ్రద్ధలతో డిజెలను పక్కనపెట్టి ఊరేగింపుగా నిర్వహించుకోవాలన్నారు, మద్యం సేవించి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, అలాగే విద్యుత్ సర్వీసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంటపాల వద్ద కమిటీ సభ్యులు మాత్రమే పూర్తి బాధ్యత వహించాలన్నారు, అనంతరం తాసిల్దార్ మారుతి గణేష్ నిమజ్జనం ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సమావేశంలో పీస్ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమపెళ్లికి బంధువులు నిరాకరించడంతో యువకుడు ఆత్మహత్య

బత్తలపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు

ప్రేమించిన బంధువుల అమ్మాయితో పెళ్లి చేసుకోవడానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో మనస్థాపం చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని రాఘువంపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాఘువంపల్లి గ్రామానికి చెందిన తలారి నరసింహులు కుమారుడు తలారి గుణ (18) సంవత్సరాల యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు బంధువుల యువతిని ప్రేమించాడని ఈ విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లితండ్రులు, బంధువులు వారి ప్రేమను అంగీకరించకపోవడం, తను ప్రేమించిన అమ్మాయితో పెళ్లి కాకుండా పోతుందని మనస్థాపం చెంది తమ వ్యవసాయం పొలం వద్ద మామిడి తోటలో చెట్టుకు చీరతో గురువారం రాత్రి సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు మృతుని తండ్రి నరసింహులు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నాడన్నారు. శుక్రవారం తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

09ATP27_09ATP27.qxd 22-08-2025 PM 10:52 Page 1



## జియారత్‌తో ముగిసిన బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాలు

-తెల్లవారుజాము వరకు కొనసాగిన షంషేరు ఊరేగింపు

-భక్తులతో కిటకిటలాడుతున్న అమ్మవారి దర్గా

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త



బీబీ జైనబ్బీ అమ్మవారి సమాధివద్ద శంషేర్ ఉంచిన దృశ్యం

పట్టణంలో ప్రసిద్ధ బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాలు శుక్రవారం జియారత్ కార్యక్రమంతో వైభవంగా ముగిసాయి. ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభమైన ఉరుసు ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి మొదలు, శుక్రవారం తెల్లవారుజాము వరకు పట్టణ వీధుల్లో షంషేరు ఊరేగింపు వైభవంగా కొనసాగింది. శుక్రవారం



అమ్మవారికి సమర్పించడానికి చాదర్‌ను ఊరేగింపుగా తీసుకెళుతున్న మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం

సాయంత్రం అమ్మవారి దర్గా లో జియారత్ ఫాతెహా ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించిన భక్తుల కు ప్రసాదం, అన్నదానం నిర్వహించారు. రాత్రి ఖవ్వాలి పోటీలు ఆసక్తికరంగా కొనసాగాయి. ఆనవాయితీ ప్రకారం మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు వందలాది తరలివచ్చి అమ్మవారికి కోర్కెల గాజులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు హోతూరు బాషా, ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్, అసోసియేట్ ప్రసిడెంట్ పామిడి జాకీర్, కార్యదర్శి జి.యం.ఎస్.షాకీర్, జాయింట్ సెక్రెటరీలు గంగవరం శర్మాస్‌వలి, కణేకల్ యూసూఫ్, కోశాధికారి జండా జిలాన్‌బాషా, సహ కోశాధికరి బేల్దార్ శర్మాస్, టీమ్ మేనేజర్ బళ్లారి సాదిక్, సలహా సభ్యులు సభ్యులు మెకానిక్ కె.అబ్దుల్ రెహమాన్, బొంబాయిసేట్ మోయినుద్దీన్, డైరెక్టర్లు అయ్యార్‌బాబా, సి.ప్రభాకర్, ఎస్.ఇర్ఫాన్, జి.నబీరసూల్, తాజుద్దీన్, ఎ.ఆసీఫ్, కె.ఫారుక్, యన్.సాయిక్రిష్ణ, కె.మహేష్, సిలార్ శర్మాస్‌వలి, జి.నూర్‌మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి నాలుగేళ్ళ బాలుడికి తీవ్ర గాయాలు

-సేద్యం చేస్తున్న ట్రాక్టర్ నుండి జారిపడిన వైనం

-బాలుడిని కాపాడబోయిన పెదనాన్నకు గాయాలు

-చికిత్స అందించడంలో డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యంపై విమర్శలు

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన బాలుడు ఋత్విక్, గాయపడిన పెదనాన్న ఎర్రిస్వామి

మండల పరిధి లోని రాయంపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ట్రాక్టర్ కింద పడి నాలుగేళ్ళ వయసుగల బాలుడు ఋత్విక్ తీవ్రంగా గాయపడ్డారు. బాలుడి తండ్రి లక్ష్మన్న గ్రామ సమీపంలోని చింత తోపులవద్దగల తన బయలు భూమిలో ట్రాక్టర్‌తో కొడుకును పక్కన కూర్చోబెట్టుకొని గుంటక పాస్తుండగా ప్రమాదవశాత్తు ఋత్విక్ అదుపుతప్పి ట్రాక్టర్ చక్రం కింద పడిపోగా అతని ఎడమ కంటికి తీవ్రంగా గాయమైంది. బాలుడు కిందపడిపోయిన విషయాన్ని గమనించిన పక్కనే ఉన్న పెదనాన్న ఎర్రిస్వామి బాలుడిని రక్షించేందుకు ప్రయత్నించిన క్రమంలో ఆయనకు కూడా ట్రాక్టర్ తగిలి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన బాలుడు ఋత్విక్‌తోపాటు అతని పెదనాన్న ఎర్రిస్వామిను హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఇక్కడ బాలుడికి చికిత్స అందించ డంలో డ్యూటీ డాక్టర్ వ్యవహరించిన తీరుపై క్షతగ్రాతుల కుటుంబ సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గాయపడిన బాలుడి కంటి నుండి ధారగా రక్తం కారుతుండగా సదరు డ్యూటీ డాక్టర్ కట్లుకట్టే గదిలోకి వచ్చి అక్కడి సిబ్బందికి సూచనలిచ్చి వెళ్లిపోయారుతప్ప దగ్గరుండి చికిత్స అందించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. నర్సులు, కట్లుకట్టే సిబ్బందే బాలుడికి చికిత్సచేసి కంటికి కట్టు కట్టడం కనిపించింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టుకు చెందిన అంబులెన్స్‌లో గాయప డిన ఇరువురిని మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్రంలో ఆసుపత్రికి తరలించారు.

## బీబీ జైనబ్బీ అమ్మవారికి చాదర్ సమర్పించిన దూదేకుల సంక్షేమ సంఘం

-అందరూ బాగుండాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



అమ్మవారికి చాదర్ సమర్పించి ప్రార్థనలు నిర్వహిస్తున్న నూర్‌భాషా మహమ్మద్ దూదేకుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రసిద్ధ బీబీ జైనబ్బీ దర్గా అమ్మవారికి ఉరుసు ఉత్స వాల సంద ర్భంగా శుక్రవా రం రాత్రి నూర్ భాషా మహ మ్మద్ దూదేకుల సంక్షేమ సంఘం ప్రతిని ధులు చాదర్ సమర్పించారు. చాదర్‌ను ఊరేగింపుగా దర్గాకు తీసుకొచ్చి అమ్మవారి జీవ సమాధిపై కప్పి అందరూ బాగుండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎన్.తయూబ్, ఉపాధ్యక్షులు టైలర్ డి.శర్మస్‌వలి, గౌరవ సలహాదారు డి.అబ్దుల్ కరీం, కార్యదర్శి డి.దస్తగిరి, కోశాధికారి డి.సిద్దయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సేంద్రీయ రైతు సంజీవరెడ్డిను సన్మానించిన జైకిసాన్ ఫౌండేషన్

-ఎందరికీ ఆదర్శ నిలుస్తున్నాడని కొనియాడిన సంస్థ ఛైర్మెన్, ఏడీఏ



పొలంలోనే సేంద్రీయ రైతు సంజీవరెడ్డిను సన్మానిస్తున్న జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్, ఏడీఏ ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని రాయంపల్లి గ్రామానికి చెందిన సేంద్రీయ పద్ధతిలో పంటలను సాగు చేస్తున్న యువరైతు సంజీవరెడ్డిను జైకిసాన్ ఫౌండేషన్ శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఉదయం పొలానికి వెళ్లిన జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్, ఏడీఏ ఎస్.సత్యనారాయణతో కలిసి షాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెలలో కురిసిన తొలకరి చినుకులకు సంజీవరెడ్డి మిరప (ఎర్ర మిరప) సాగుకు ముందుగానే 9 రకాల పచ్చిరొట్టె ఎరువులను తయారు చేసుకొని వేశాడన్నారు. రసాయన సేద్యం ఖర్చుతో కూడుకున్నదని సేంద్రీయ సేద్యం, ప్రకృతి సేద్యం పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ఖర్చును తగ్గిస్తుందన్నారు. మిరప పంట పెట్టడానికి ముందు పచ్చి రొట్టె ఎరువులు వేసి భూమిలోకి కలియదున్నడం దాదాపు 10 టన్నుల పశువుల ఎరువుతో సమానమని తద్వారా పైరు రోగరహితంగా మంచి ఆరోగ్యంగా నాణ్యతతో కూడిన పంట దిగుబడులను అందిస్తుందన్నారు. సంజీవిరెడ్డిను ఇతర రైతులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు చరణ్‌బాబు, యువరైతులు శ్రీనివాసులు, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్స్ ఇస్తే త్వరగా డబ్బు చెల్లింపులు

-డీసీవో, ఉరవకొండ టౌన్ బ్యాంక్ లిక్విడిటేర్ ఇ.అరుణకుమారి

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త



జిల్లా సహకార అధికారి, బ్యాంకు లిక్విడేటర్ ఇ.అరుణకుమారి

ఇప్పటివరకు డబ్బులు రాని 853 మంది డిపాజిటర్లు వెంటనే ఇతర బ్యాంకుల్లోని తమ ఖాతా సంఖ్య, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్‌లను అందిస్తే త్వరగా డబ్బులు చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా సహకార అధికారి, ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిక్విడిటేర్ ఇ.అరుణకుమారి సూచించారు. శుక్రవారం డీసీవో ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో 4,811 మంది డిపాజిటర్లకుగాను 5.93 కోట్ల రూపాయలు చెల్లించాలని డీఐసీజీసీ వారికి క్లైములను పంపించగా వారు 1,120 మంది డిపాజిటర్లకు 4.20 కోట్ల రూపాయలు చెల్లింపునకు అంగీకరించగా బ్యాంకు ద్వారా ఇప్పటివరకు 3.88 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. ఇందులో మిగిలిన 853 మంది డిపాజిటర్లకు త్వరగా డబ్బులు రావాలంటే వారి ఇతర బ్యాంకులకు సంబంధించిన ఖాతా సంఖ్య, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ అవసరమని డిపాజిటర్లు వెంటనే వాటిని అందిచాలని సూచించారు. మిగిలిన 3,691 మంది డిపాజిటర్లు వారి యొక్క ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు ఖాతా సంఖ్య, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్‌లను అందిస్తే డిపాజిట్ మొత్తాలు త్వరగా వచ్చే అవకాశం ఉందని డీసీవో వివరించారు.

## వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు బూదగవి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

-తిరుపతిలో జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో విజయం



వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం కె.విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు వి.రమాదేవి, ఎస్.ఎం.అంజుమ్, సి.వినయ్ వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో తిరుపతిలోని ఎస్.వి.వి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 24, 25, 26 తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని వివరించారు. గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు వెయిల్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై హెచ్‌ఎం, పీడీ, ఇతర ఉపాధ్యాయులు, గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.

## పావగడ పట్టణంలో వైభవంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ, ఆగస్టు 22 ప్రభాతవార్త

పావగడ పట్టణములో శుక్రవారం తెలుగు చలనచిత్రం నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను హెల్ప్ సొసైటీ, చిరు అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనీశ్వర సర్కిల్లో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అభిమానుల నుంచి అన్నదాత కార్యక్రమాన్ని, నమ్మ ఆరోగ్య కేంద్రంలో హెల్ప్ సొసైటీ, తుముకూరు శ్రీదేవి హాస్పిటల్ నుంచి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్, కౌన్సిలర్ వెంకటరమణ, సమాజ సేవకులు ప్రమోద్, అమిలినేని మూర్తి, అమిలినేని నరేష్, చల్లా ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## కెంకెర గ్రామంలో ఘనంగా కృష్ణ జయంతి వేడుకలు



హారతి ఉత్సవాలు దృశ్యం

అమరాపురం ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని కెంకెర గ్రామంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలను శ్రీకృష్ణ యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి మరియు కలస పూడి ఉత్సవాలను శ్రీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించారు. యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ట్రాక్టర్లో ప్రతిష్టాపన చేసి గ్రామంలోని పురవీధుల గుండా డీజే డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ స్వామి వారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశేష పూజా కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కెంకెర గ్రామం యాదవ యువక సంఘం సభ్యులు మరియు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న అభిమానులు దృశ్యం

బుక్క పట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నం లో మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. తేరు కూడలి నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఎదుట మెగాస్టార్ చిరంజీవి జన్మదిన కేక్ ను కట్ చేసి ఒకరికొకరు చేర్పించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ చిరంజీవి క్రింది సాయి నుంచి పై స్థాయికి రంగంలో రాణించడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. వీటన్నిటిని అధిగమించి సినీ హీరోల మధ్య ఒక గొప్ప హీరోగా స్థానం సంపాదించుకున్నారని, ఆయన కుటుంబీకులు సైతం ఆదుకొంటూ సిని రంగంలోనే కాకుండా రాజకీయ రంగాల లో వారిని తీసుకురావడం ఆయన అంకితభావానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాసులు, టైలర్ శివప్రసాద్, కాయగూరల చంద్ర మురళి, గణేష్, నెట్ గణేష్, తోట అనిల్ కుమార్ ఎం.కె.నాగరాజు, మగ్గం చంద్ర మగ్గం, లక్ష్మీనారాయణ, సంకు నాగభూషణ, సంకు మహేష్, రమణ రాయల్, దేవిశెట్టి సాయి శంకర్, మన్సూర్, నాయుడు ప్రవీణ్, వీరితోపాటు పలువురు అభిమానలు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు పెన్షన్లు అందించండి...!

ధర్మవరం రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త

అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ను అందించాలని శ్రీ సాయి ధర్మాంబా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు లలిత కార్యదర్శి నాగార్జున లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు తిరిగి యధావిధిగా పెన్షన్లను కొనసాగించుటకై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గంగా దివ్యాంగుల సర్టిఫికెట్స్ రీ వెరిఫికేషన్ పూర్తి కావడం జరిగిందని, అందులో అర్హులైన దివ్యాంగులు కూడా ఉన్నారని, కానీ ఆ దివ్యాంగులను అణహర్గా గుర్తించడం పద్ధతి కాదని తెలిపారు. కావున నిజమైన అర్హులను గుర్తిస్తూ, అర్హులు కాని వారిని తొలగిస్తూ, దివ్యాంగులందరికీ పెన్షన్లు యధా విధంగా పంపిణీ చేయాలని వారు తెలిపారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ విచారణ జరిపి వికలాంగులకు న్యాయం చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిత, లావణ్య ,లీలావతి, నాగేష్, పర్వీనా, అనిల్, ప్రేమలత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించండి..

### ఎంపీడీవో సాయి మనోహర్.

ధర్మవరం రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త

మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఎంపీడీవో సాయి



మట్టి గణపతిని పూజించే కరపత్రాలను విడుదల చేసిన ఎంపీడీవో

మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మట్టి గణపతిని పూజించే కరపత్రాలను, ఎంపీడీవో, అధికారులు, సిబ్బంది నడుమ విడుదల చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ "మట్టి గణపతి ముద్దు రంగుల గణపతి వద్దు"అన్న నినాదాన్ని వారు తెలిపారు. మట్టి గణపతి భవిష్యత్ తరాలకు కూడా ఎంతో మంచిగా ఉంటుందని, అదే రంగుల గణపతి విగ్రహాలలో వివిధ రకాల రసాయన మిశ్రమములు కలిసి ఉంటాయని, దీని ద్వారా పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని, భవిష్యత్ తరాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. మండల పరిధిలో రంగుల వినాయక విగ్రహాలను చెరువులలో కుంటలలో పడి వేయడం వల్ల పశువులతోపాటు చెరువులోని నీరు కూడా కాలుష్యం అవుతుందని తెలిపారు. దీనివల్ల నష్టాలు తప్పితే ఏది ప్రయోజనం ఉండదని వారు స్పష్టం చేశారు. కావున సమన్వయంతో కార్యాలయంలోని అధికారులు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాల్సి న బాధ్యత మన మీద ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో. అబ్దుల్ నబి,ఏపిఓ. సుధాకర్ సిబ్బంది సుబ్రమణ్యం వెంకటేష్ చౌదరి , ఎన్ ఆర్ ఈజీఎస్ సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

## అందరి ఆరోగ్యం కోసం...గోరంట్లలో ఫ్రెండ్లీ షటిల్ టోర్నమెంట్

-అశోక్, దామోదర్‌రెడ్డి, నాగరాజు, సిరాజుద్దీన్‌ల ఆధ్వర్యంలో ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

గోరంట్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త

గోరంట్ల మండలం బాలుర హైస్కూల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఫ్రెండ్లీ షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతిరోజు గ్రౌండ్‌లో వ్యాయామం చేసే అన్ని రకాల వృత్తుల వారు, ఉద్యోగులు అందరూ భాగస్వామ్యమయ్యారు. ప్రతిరోజు దైనందిన కార్యక్రమాల్లో బిజీ బిజీగా వుండే ఉద్యోగులు, ఆటగాళ్లు స్నేహపూర్వకంగా, ఆహ్లాదకరంగా గడిపి ఒత్తిడి నుండి ఉపశమనం పొందాలని ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్గనైజర్లు అశోక్, దామోదర్‌రెడ్డి, నాగరాజు, సిరాజుద్దీన్‌లు తెలియచేశారు. మొత్తం 12 టీంలు నాలుగు గ్రూపులుగా ఏర్పడి, క్వార్టర్‌ఫైనల్, సెమీఫైనల్, ఫైనల్స్ ఆడటం ద్వారా ఈ టోర్నమెంట్ ముగియనుంది. టోర్నమెంట్‌కు స్పాన్సర్ షిప్, ట్రోఫీలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీ శంకర్‌ను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో నరేంద్రరెడ్డి, వేమనారాయణ, ప్రసాద్, విజయనాయక్, రమణ, ఉపేంద్రరెడ్డి, బాబు, ప్రతాప్‌రెడ్డి, అంజనప్ప, రాజారెడ్డి, వేణు, సత్తిరెడ్డి, ఉపేంద్ర పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌కు... గోరంట్ల బిజెపి నేతల స్వాగతం

-పుష్పగుచ్ఛం అందచేసిన జిల్లా అధ్యక్షుడు శేఖర్, మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ

గోరంట్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త



మంత్రికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

సోమందేపల్లిలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, గోరంట్ల మండల అధ్యక్షులు బోయ లక్ష్మి నారాయణలు పెనుకొండ వైజంక్షన్‌లో పుష్పగుచ్ఛంతో పాటు నంది విగ్రహం జ్ఞాపిక అందచేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భజంత్రీ శంకర, ఎనుముల రామకృష్ణ, గోపీనాథ్, మమత, వెంకటాచలం, పూల గంగాధర్, వడల చంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, హరీష్, ముంతాజ్బు, రామాంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 6 నెలల కాలంలోనే...ఆ ఇంట 3 వరుస ఆత్మహత్యలు

-చింత చెట్టుకు ఉరి వేసుకుని అంజనప్ప మృతి

-నెలల వ్యవధిలోనే...కొడుకు, భార్య ఆత్మహత్యలు...జీర్ణించుకోలేక అంజనప్ప చెట్టుకు ఉరి

గోరంట్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త



చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న అంజనప్ప

అయ్యో పాపం ఆ పేద కుటుంబానికి ఏమిటి ఈ శాపం, నెలలు గడవక ముందే మొదట కొడుకు ఆ తరువాత భార్య నేడు ఇంటి యజమాని అంజనప్ప (68) ఆత్మహత్య సంఘటన అందరిని కలచివేస్తోంది. సాధారణ కుటుంబంగా జీవనం సాగించుకుంటున్న అంజనప్పకు భార్య, ఇద్దరు కొడుకులు వున్నారు. అయితే గత ఆరు నెలల లోపు పెద్ద కుమారుడు శ్రీనివాసులు ఆత్మహత్య చేసుకోగా ఆ సంఘటన జీర్ణించుకోలేని తల్లి సాకమ్మ సైతం కొడుకు చనిపోయిన నెలలోపే ఆమె సైతం ఆత్మహత్య చేసుకుంది. ఆనాటి నుండి ఆ సంఘటనలు జీర్ణించుకోలేక పదేపదే గుర్తు చేసుకుంటూ ఇంటి పెద్ద అంజనప్ప శుక్రవారం గోరంట్ల పట్టణ సమీపంలోని ఎముకలగుట్లపల్లి గ్రామానికి వెళ్లే దారిలో గజ్జలపల్లి వంక వద్ద చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అయితే ఆయన ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి వుంది.

## ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



కొల్హాపురి మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం, మారెమ్మదేవతను అలంకరించిన దృశ్యం

అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త

శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అగళి మారెమ్మదేవత రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మి దేవతల మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరిఇంచడంతోపాటు నిమ్మకాయల హారాలతో అలంకరించారు. శుక్రవారం రోజు ఈ దేవతల పూజల్లో పాల్గొంటే ఐశ్వర్యం సిద్ధిస్తుందని, అంతా మంచే జరుగుతుందని, శుభాలు కలుగుతాయని, దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని, భక్తుల విశ్వాసం. శ్రావణ శుక్రవారం రోఎజు దేవీ పూజల్లో పాల్గొని ఆశీర్వాదం పొందాలని భక్తుల విశ్వాసం. హారతులను గన్నేరు పూలతో, వేపాకులతో అలంకరించి దేవాలయాల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వాటిని దేవాలయంపై వేయడం ఆనవాయితీ. అదే విధంగా దేవతలకు శుక్రవారం రోజు వడిబియ్యం, గాజులు, నిమ్మకాయలు, పసుపు, కుంకుమతోపాటు వివిధ రకాల పూలమాలలను ఈ మాతలకు సమర్పించడం ఆనవాయితీ. మహా మంగళహారతి అనంతరం ప్రసాద వితరణతో పూజా కార్యక్రమం పూర్తి అయింది.

